

# నవభూమి

## తెలంగాణ అనుబంధం

02 ఏప్రిల్,2025 బుధవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# యూనివర్సిటీలో ఇంచు భూమిని కూడా ముట్టుకోం

## ❑ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై అబద్ధాల మీద బతుకుతున్న కొన్ని రాజకీయ పార్టీలు ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని యూనివర్సిటీ నుంచి గుంచుకున్నట్లు ప్రచారం జరుగుతోందని.. వాస్తవాలు ప్రజలకు తెలియాలని మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

2004లో 400ఎకరాలను ఐఎంజీ భారత్‌కు అప్పటి ప్రభుత్వం అప్పగించిందని మల్లు భట్టి విక్రమార్క గుర్తుచేశారు. దానికి బదులుగా అప్పటి ప్రభుత్వం గోపన్‌పల్లిలోని 397 ఎకరాలు యూనివర్సిటీకి ఇచ్చిందని గుర్తుచేశారు. బిల్లీ రావుకు చెందిన ఐఎంజీ భారత్ అనే ఫ్రాడ్ కంపెనీకి ఇచ్చిన భూ ఒప్పందాన్ని



2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. ఆ సంస్థ కోర్టుకు వెళ్లగా.. ప్రజల ఆస్తి ప్రజలకే ఉండాలని ప్రభుత్వం పోరాటం చేసిందని తెలిపారు. రేవంత్ ప్రభుత్వం కొట్లాడి కేసు గెలిచిందని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.

ఆ విలువైన భూమిని కాపాడామని మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆ భూమిని రెవెన్యూ విభాగానికి, టీజీఐఐసీకి అప్పగించామని..దీన్ని ఎవరైనా అభినందించాలని తెలిపారు. అక్కడకు అంతర్జాతీయ సంస్థలు తెచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఇందులో ప్రభుత్వ స్వార్థం ఏమి లేదని చెప్పారు. కొంత మంది రాజకీయ కుట్రతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీలో ఇంచు భూమిని కూడా తాము ముట్టుకోమని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆ యూనివర్సిటీతో తమకు కూడా అనుబంధం ఉందని గుర్తుచేశారు. 400ఎకరాలను కాపాడి తాము ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. కొంతమంది వ్యక్తుల కోసం ఆస్తిని తాకట్టు పెట్టమని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై రెండు ప్రతిపక్ష పార్టీల నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. అబద్ధాలను నిజాలుగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. ఫెవికాల్ బంధం ఉన్న ఆ రెండు పార్టీలకు అక్కడ హై రైజ్ భవనాలు కడితే పర్యావరణం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఆనాడు ప్రభుత్వ పెద్దలు ఆ భూమిని కొట్టేయాలని చూశారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.



తాము కొట్లాడి ప్రభుత్వ స్వాధీనం చేస్తే జీర్ణించుకోలేకపోతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. అటవీ ప్రాణులకు అక్కడ నష్టం జరిగిందా.. ప్రత్యేక కమిటీ వేసి విచారణ జరిపిద్దామని సవాల్ విసిరారు. హరగోపాల్, నరసింహా రెడ్డి వంటి ప్రొఫెసర్లు, పర్యావరణ వేత్తలు అక్కడి పరిస్థితి తమకు వివరించారని గుర్తుచేశారు. హెచ్‌సీయూ భూమి ఇంచు తగ్గకుండా దానికే టైటిల్ ఇవ్వాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. విద్యార్థుల ముసుగులో కొందరు అరాచకం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం ఉపేక్షించదని హెచ్చరించారు. హెచ్‌సీయూ ఏర్పాటు చేసింది ఇందిరాగాంధీ హయాంలోనేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేశారు.

కంచె గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ భూములపై బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అపోహలు సృష్టిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. సర్వే నంబర్ 25లోని 400ఎకరాల భూమి రెండు దశాబ్దాలుగా న్యాయ పోరాటంలో ఉందని తెలిపారు. హెచ్‌సీయూ నుంచి ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదని స్పష్టం చేశారు. కొన్ని పార్టీలతో సంబంధాలు ఉన్న సంఘాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు.

తాము పని చేయకుండా వారు అడ్డు తగులుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. రిజిస్ట్రార్‌తో తాము సంప్రదింపులు కూడా చేశామని గుర్తుచేశారు. రెండు రోజులుగా కొన్ని పార్టీల నేతలు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సహజసిద్ధ



రాతి నిర్మాణాలు, పీకాక్ లేక్, లేక్‌లను కాపాడుకుంటూనే రేవంత్ ప్రభుత్వం ముందుకెళ్తుందని చెప్పారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలు ప్రభుత్వ భూమి అని తేల్చిచెప్పారు. న్యాయ పోరాటం చేసి ఆ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువచ్చామని.. దీన్ని అడ్డుకోవాలని కొందరు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ ఈ విషయాన్ని రాజకీయ కోణంలో చూడటం మానుకోవాలని హితవు పలికారు. విద్యార్థులు పార్టీల ప్రేరేపణకు దూరంగా ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.



## ఆక్రమణను అడ్డుకోండి

**న్యూఢిల్లీ-నవభూమి:**బీజేపీ తెలంగాణ ఎంపీలు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్,కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌కి హెచ్‌సీయూ భూముల ఆక్రమణను అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. భూముల్లో ఔషధ మొక్కలు, పక్షులు, ఇతర జీవరాశులు ఉంటాయన్నారు.

## ఈ ఒక్క పోటో వంద ప్రశ్నలకు సమాధానం

ఈ ఫోటోతో ప్రభుత్వం వెనక్కి తగ్గినా ఆశ్చర్యం లేదు!

జాతీయ పక్షి! రాష్ట్ర జంతువు!! ఆహాకారాల ఫోటో!!!

జాతీయ స్థాయి ఉద్యమానికి రూపుదాల్చేనా?

వైరల్ అవుతున్న ఈ ఫోటోతో డ్యామేజ్ ఏర్పడేనా ప్రభుత్వ ఇమేజ్‌కి?

ప్రభుత్వం వెనక్కు తగ్గి హీరోనా! ముందుకెళ్ళి జీరోనా!!

**తుమ్మలపల్లి ప్రసాద్ - సీనియర్ జర్నలిస్ట్**



# మేడ్చల్‌లో ప్రభుత్వ భూములు హాంఫట్

- ❑ శ్రీరంగవరంలో జనప్రియ గుండ్ల పోచంపల్లిలో ఉర్జితపై ఆరోపణలు
- ❑ కబ్జాకు గురైనా భూములపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్
- ❑ నిద్రమత్తులో రెవెన్యూ అధికారులు







**మేడ్చల్ - ఏప్రిల్ 1:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లాలోని ప్రభుత్వ భూములు హాంఫట్ కనుమరుగైపోతున్నాయి .జనప్రియ, ఉర్జిత కన్స్ట్రక్షన్ సంస్థలపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. శ్రీరంగవరంలో జనప్రియ ఆలయ భూములతో పాటు ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లఆరోపణలువినిపిస్తున్నాయి తాజాగా గుండ్ల పోచంపల్లి లో ఉర్జిత కన్స్ట్రక్షన్ సంస్థ ప్రభుత్వ స్థలంలో ప్రహరి గోడనిర్మిస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి.గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో ఉర్జిత కన్స్ట్రక్షన్ సంస్థ భవన నిర్మాణాలను చేపడుతుంది. ఇందులో 136 సర్వే నెంబర్ లో 23 గుంటల ప్రభుత్వ స్థలం ఉంది. అయితే ఉర్జిత సంస్థ యజమానులు భవన నిర్మాణాల కోసం ప్రహరీ గోడ ను నిర్మిస్తుంది. అయితే ఈ ప్రహరీ గోడ ను సర్వేనెంబర్ 136 లో ఐదు గుంటల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మిస్తున్నారు అంటూ ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో సమగ్ర విచారణ జరిపితే అసలు విషయం బయటకు వస్తుందని, ఈ విషయంలో రెవెన్యూ అధికారులు స్పందించి 136 సర్వే నెంబర్లు సర్వే నిర్వహించి హద్దులు పెట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. శ్రీరంగవరంలో. మేడ్చల్ మండలం శ్రీరంగాపురంలో 218 సర్వే నెంబర్ లో జనప్రియ ఆలయ భూములతో పాటు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిందని ఆరోపణలు ఉన్నాయి. 218 సర్వే నెంబర్ లోని సీతారాము ల ఆలయానికి సంబంధించిన ఎకరం 20 గుంటలు ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు గుప్పు మంటున్నాయి. ఈ విషయాన్ని గ్రామస్తులు రెవెన్యూ అధికారుల దృష్టికి సైతం తీసుకెళ్లారు. 218 సర్వే నెంబర్ లో సర్వే నిర్వహించి హద్దులు పెట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇదేవిధంగా జనప్రియ వెంచర్ లో 218 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ భూమి కబ్జా కు గురైందని వచ్చిన ఆరోపణల పై సర్వే చేసి ఇది ప్రభుత్వ భూమి అంటూ బోర్డును పాతిన రెవెన్యూ అధికారులు హద్దులు పెట్టడం మరిచారు. ప్రభుత్వ స్థలం అని గుర్తించిన రెవెన్యూ అధికారులు హద్దులు పెట్టడానికి ఏంటి ఇబ్బందులు అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే జనప్రియ ప్రభుత్వ స్థలం చుట్టూ సైతం కాంపౌండ్‌ను నిర్మించుకుంది. హద్దులు నిర్ణయించకపోతే పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చే అవకాశం ఉందని రెవెన్యూ అధికారులు ఈ విషయంలో స్పందించి హద్దులు పెట్టాలని శ్రీరంగవరం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు


వార్షిక ఉత్పత్తిలో ఇల్లెందుకి మొదటి స్థానం 2

# పదోన్నతిపై వెళుతున్న ఎస్వోటు జియం రఘుపతికి ఆత్మీయ సన్మానం



**రామగిరి ఏప్రిల్ 01 నవభూమి:**-మంగళవారం జి.యం. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో రామగుండం-3 ఏరియాలో ఎస్వోటుజియం గా విధులు నిర్వహిస్తూ, కార్పొరేట్ కార్యాలయం హెచ్.ఆర్.డి. విభాగం జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొంది బదిలీపై వెళున్న గుంజపడుగు రఘుపతి ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తో పాటు వివిధ గనులు, విభాగాధిపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం-3 ఏరియాలో సుమారు 4 సంవత్సరాల పాటు విధేయతతో, అంకిత భావంతో ఎస్వోటుజియంగా వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్పొరేట్ హెచ్.ఆర్.డి విభాగం జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొందినందుకు గాను వారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎజిఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, అధికారులు బి.వి.సత్యనారాయణ, రాజేంద్ర కుమార్, పి.రాజారెడ్డి, డి.జనార్ధనరెడ్డి, బి.సుదర్శనం, ధూప్ సింగ్, నాగేశ్వరరావు, ఉదయ్ భాస్కర్, చంద్రశేఖర్, కళ్యాణ్ చక్రవర్తి, కోల శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నూతన ఆర్థిక సంవత్సరం పూజా కార్యక్రమాలు నిర్వహించిన జియంలు



**రామగిరి ఏప్రిల్ 01 నవభూమి:**-2025-26 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా ఏప్రిల్ 1 మంగళవారం నాడు జి.యం. కార్యాలయంలోని ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ కు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, సంస్థ లాభాల బాటలో పయనించాలని, ఉద్యోగులందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం గుంజపడుగు రఘుపతి, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఇతర విభాగాధిపతులు,అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు

# వార్షిక ఉత్పత్తిలో ఇల్లెందుకి మొదటి స్థానం

**ఇల్లెందు ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** సింగరేణి వ్యాప్తంగా 2024 - 2025 బొగ్గు ఉత్పత్తి సింగరేణి పుట్టినింట అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి చేసి మొదటి స్థానంలో నిలిచిందని జిఎం కృష్ణయ్య తెలిపారు. వార్షికంలో 41.30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం ఉండగా 42.75 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగిందని మంగళవారం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.

# విశ్వవిద్యాల భూములు కాంగ్రెస్ పార్టీ అమ్మడం సరికాదు

- సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి డి బాల్ రెడ్డి
- విశ్వవిద్యాలయంలో 400 ఎకరాలు భూమిని అమ్మడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు




**వీపనగండ్ల ఏప్రిల్ 2 నవభూమి:** కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయంలో 400 ఎకరాలు భూమిని అమ్మడాని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ,,, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వమని చెప్పుకుంటూ విశ్వవిద్యాలయానికి సంబంధించిన భూములను అమ్మి ఆదాయాన్ని సమకూర్చుకోవడం ఆలోచన తప్పు అని అన్నారు. విద్యా రంగంలో పెరుగుతున్న పోటీ తత్వానికి అనుకూలంగా ఇంకా విద్యాసంస్థల నిర్మించాలి కానీ ప్రవేట్ వ్యక్తులకు విశ్వవిద్యాల భూములు అమ్మడం మంచిది కాదని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను ప్రైవేటు సంస్థలకు అమ్మినట్లుగా ఇప్పుడు అదే తప్పు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఎద్దేవ చేశారు. పట్టణాలలో నిరుపేద పేద మధ్యతరగతి ప్రజలకు నివాసం ఉండడానికి ఇల్లు కూడా లేదని అలాంటి అర్హులైన ప్రజలను గుర్తించి ప్రభుత్వ స్థలాలలో వారికి ప్రభుత్వమే ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడానికి అనువైన వివిధ మార్గాలను చూడాలని, హైదరాబాద్ విశ్వవిద్యాలయ భూముల అమ్మకాన్ని వెంటనే ఆపివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. సిపిఎం మండల నాయకులు సిహెచ్ వెంకటయ్య, జక్కుల ఆశన్న, నక్క ఈశ్వర్, నవీన్ తదితర కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేసి ప్రభుత్వ భూములను ప్రజల పక్షాన నిలబడి కాపాడుకుంటామని అన్నారు.

# పసిపిల్లలకు పౌష్టికాహారం పంపిణీ చేసిన గ్రామ అధ్యక్షురాలు ఎత్తం చిట్టెమ్మ, అంగన్వాడి టీచర్



**వీపనగండ్ల ఏప్రిల్ 2 నవభూమి:**- వీపనగండ్ల మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్లో గ్రామ హెల్త్ న్యూట్రిషన్ డే సందర్భంగా మంగళవారం గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు ఎతం చిట్టెమ్మ. కార్యదర్శి ముంత అలివేల,మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లో పసి పిల్లల ఎదుగుదల కోసం ప్రభుత్వం నుండి అందిన గుడ్లు. బాలామృతం చిన్నారుల తల్లులకు పంపిణీ పంపిణీ చేశారు. అలాగే ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల వరకు వయసు ఉన్న పిల్లల ప్రభుత్వ నుండి ఈ సరుకులు అందిస్తామని అన్నారు. అలాగే జీరో వయసు నుండి ఐదు సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకు ఎత్తు బరువులు తీయటం జరిగిందని తక్కువ బరువులు ఉన్న పిల్లలను గుర్తించి పంపించటం జరుగుతుందని అంగన్వాడీ టీచర్లు సుగుణ బాయ్, ఎల్లమ్మ, మహేశ్వరి, తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయమ్మలు లచ్చమ్మ,నీరజ, పలువురు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# అర్చకులు ఆధ్యాత్మికతను పెంపొందించాలి

- సంఘటితంగా ఎదిగేందుకు కృషి చేయాలి
- డిడిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు లోకుర్తి జయతీర్థ చారి



**పరిగి,ఏప్రిల్ 1 (నవభూమి):**-దేవాలయ అర్చకులు ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు కృషి చేయాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు లోకుర్తి జయ తీర్థ చారి పిలుపునిచ్చారు. మంగళవారం దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలోని డిడిఎన్ఎస్ ప్రధాన కార్యదర్శి కరణం శ్రీకాంత్ నివాసంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిడిఎన్ఎస్ అర్చకులు దేవాలయాల సుచి శుభ్రత పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా భక్తి భావన పెంపొందించాలని అన్నారు.అర్చకులు ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ సంఘటితంగా ఎదిగేందుకు కృషి చేయాలని అన్నారు.ధూప దీప నైవేద్య అర్చక సంఘం లో సభ్యత్వ నమోదు చేయించేందుకు కార్యవర్గ సభ్యులు సన్నార్థం కావాలని పిలుపునిచ్చారు. అర్చకులు ఉన్నతికి కార్యవర్గం ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిడిఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ రామ్, ప్రధాన కార్యదర్శి కరణం శ్రీకాంత్,సభ్యులు నటరాజ్ స్వామి, జగదీశ్ స్వామి, రాజశేఖర్ స్వామి, వి.శ్రీకాంత్ చారి, జె.సత్యనారాయణ రావు,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యం

**గార్ల, నవభూమి, ఏప్రిల్ 1:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోరే ప్రభుత్వమని, పేద ప్రజలకు మూడు పూటలా కడుపు నింపాలనే సదుద్దేశంతో సన్న బియ్యం పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య అన్నారు. మండల కేంద్రమైన గార్ల లో మంగళవారం సన్న బియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలకు అదనంగా మరికొన్ని పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఆచరణ సాధ్యం కాని పథకాలతో ప్రజలను ఆందోళనకు గురి చేసిందని, అలా కాకుండా పేదవారి గుండె ల్లో శాశ్వతంగా నిలిచి పోవాలన్న సంకల్పం తో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలని కనకయ్య కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, తహసీల్దార్ కృష్ణ వేణి, జూనియర్ అసిస్టెంట్ శ్రీ రాం, చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, గార్ల సొసైటీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంలో నాగవల్లి దళార్చన పూజలు



**రామగిరి ఏప్రిల్ 01 నవభూమి:**–రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం ఆవరణలో హనుమాన్ విగ్రహం వద్ద మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహానికి సింధూరం, చందనం పూసి నూతన వస్త్రాలంకరణ చేశారు. పూజారి సౌమిత్రి కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భారీగా భక్తులు పాల్గొన్నారు.

# సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా డా. కిరణ్ రాజ్



**రామగిరి ఏప్రిల్ 01 నవభూమి:**–సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా ప్రమోషన్ పొంది మెయిన్ హాస్పిటల్ కొత్తగూడెం వెళ్తున్నటువంటి డా. కిరణ్ రాజ్ ని ఐఎన్టియుసి ఆర్జీ–3 తరఫున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఫ్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, జిఎం కమిటీ నెంబర్ ఎల్లంకి రామారావు, బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీనివాస్, సెంట్రల్ సెక్రటరీ మడ్డి రాజకుమార్, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ బత్తుల రమేష్, ఓసి–2 ఫిట్ సెక్రటరీ కె ఎన్ చారి ఓసి–1 ఫిట్ సెక్రటరీ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల కాపరి రాముడిని చితకబాదిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

## కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి రాధాకృష్ణ



**వీపనగండ్ల ఏప్రిల్ 2 నవభూమి:**– వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో రాముడు అనే దళితుని కులం పేరుతో దూషిస్తూ దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ రాష్ట్ర సహకార దర్శి డి రాధాకృష్ణ డిమాండ్ చేశారు. పొలం దగ్గర పశువులు గడ్డిమేస్తూ తన పొలంలో చేనును తిన్నాయన కోపంతో గ్రామానికి చెందిన బండారి కృష్ణయ్య అనే వ్యక్తి మీసాల రాముడు మీద దాడి చేసి అతని రెండు పళ్ళు ఊడిపోవడానికి, తీవ్రంగా గాయపడడానికి కారణమైన కృష్ణయ్యను కఠినంగా శిక్షించాలని కోరారు. బాధితుని వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యుల సలహా మేరకు రెండు నెలలు విశ్రాంతి తీసుకోవాలని చెప్పినట్లు తెలిపారు. దాడి చేసిన కృష్ణయ్య పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అదేవిధంగా బాధితునికి న్యాయం చేయాలని మీసాల శరత్, దయ్యపు రఘు, రాము, రాజు, తదితరులు డిమాండ్ చేశారు.

# ఆర్యవైశ్య మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య





**ఇల్లెందు ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు పట్టణంలోని జగదాంబ సెంటర్ లో గల ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి చలివేంద్రాన్ని ఇల్లందు నియోజవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. సామాజిక సేవ చేయడంలో ఆర్యవైశ్యులు ముందుంటారని, ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతూ ఉన్నందున ప్రజల దాహం తీర్చేందుకు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, పాఠశాలలు, ప్రైవేటు వైద్యశాలలు నిత్యం రద్దీగా ఉండి విద్యార్థులు, పేద ప్రజలు నీరు కొనుక్కొని తాగాల్సిన అవసరం లేదని మండల ఆర్యవైశ్య అధ్యక్షులు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ఉపయోగపడుతుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, నరేంద్రుల అను, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, హరి హర క్షేత్రం దేవాలయ డైరెక్టర్, సీనియర్ ఆర్యవైశ్య నాయకులు కండె రమేష్, చందా భద్రం, సుబ్బారావు, దివ్వెల నాగేశ్వరరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్దాల నాగరాజు, ఉపేందర్ నాథ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ పథకం పేదలకు వరం

■ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్





**ఏన్కూరు, నవభూమి, ఏప్రిల్:** 1 దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదలను ఆదుకుంటున్నారని వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ అన్నారు. మండల పరిధిలోని జన్నారం, తిమ్మారావుపేట గ్రామాల్లో మంగళవారం రాత్రి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం పథకం అనేది పేద ప్రజల కన్నీరు తుడిచి వారి కళ్ళల్లో ఆనందం చూడాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజలను కలుపుతూ పార్టీలకతీతంగా ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం ఆలోచించే రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు నవీను,శ్రీనివాస్ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు నాయకులు మేడా ధర్మారావు లాలు నాయక్ చీరాల నరసింహారావు పులబాల నరసింహారావు సాయిలు నాగయ్య స్వర్ణ కృష్ణయ్య మాలోతు నరసింహారావు పంతగాని నరేష్ కట్ట సత్యనారాయణ బత్తిని వెంకన్న రేగళ్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమికి ఐదు కింటాళ్ల బియ్యం వితరణ

**భద్రాచలం ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఏ ఐ డి. ఇండియా ఫౌండేషన్ యూ ఎస్ ఏ వారి సహకారంతో భద్రాద్రి దేవస్థానం కి అందజేత. ఏప్రిల్ 6వ తేదీన దక్షిణ అయోధ్య భద్రాచలం లో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి తిరు కళ్యాణమునకు విచ్చేస్తున్న భక్తులకు అన్నదాన నిమిత్తం జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమెరికాలోని ఏ ఐ డి ఇండియా ఫౌండేషన్ వారు 20 బస్తాలు బియ్యం ఐదు కింటాళ్ల ని భద్రాచలం దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి యల్ రమాదేవి కి జేడీ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఈ ఓ రమాదేవి మాట్లాడుతూ జేడీ ఫౌండేషన్ కి, అమెరికా లో ఉన్నా కూడా భద్రాచలం దేవస్థానం కి బియ్యం అందించిన ఏ ఐ డి ఇండియా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు, జేడీ ఫౌండేషన్ వారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, భద్రాచలం పేరు ని నలు దిక్కు లా చాటుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ సభ్యులు హన్సి, సునీత, కడాలి నాగరాజు, యూసుఫ్ మియా, తదితరులు పాల్గొన్నారు.

